నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12




అభినందన సభలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే..

- బీసీలే నా బలం, బలగం.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం..
- బీసీలకు అన్ని విధాలా న్యాయం చేసేందుకు కృషి చేస్తా..
- నా రాజకీయ జీవితంలో విజయ్‌కుమార్‌ది చిత్రగుప్తుడి పాత్ర
- సుడా చైర్మన్ అభినందన సభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్


వివరాలు 08 లో..


# పచ్చని పండుగ




సత్తుపల్లి టౌన్ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

- ఉమ్మడి జిల్లాలో హరిత సంబురం
- ఖమ్మంలో మొక్కలు నాటిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్లు


ముదిగొండ: మొక్క నాటుతున్న లింగాల కమల్‌రాజు

తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి.. ఊరూరా నర్సరీలను ఏర్పాటు చేసి పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పెంచుతున్నది. విడతలవారీగా హరితహారం కార్యక్రమంలో జిల్లా యంత్రాంగంతో మొక్కలు నాటిస్తుండగా.. అవన్నీ వనాలవుతున్నాయి. ప్రజలను చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తున్నాయి. పక్షులు గూళ్లు పెట్టుకునేందుకు ఆవాసాలుగా.. వానరాలు ఆడుకునేందుకు నీడతోపాటు పండ్లనిస్తూ వాటి ఆకలి తీరుస్తున్నాయి. రోడ్ల వెంట వికసిస్తున్న పూలతో బాటసారులు, వాహనదారులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. కాలుష్యాన్ని నియంత్రిస్తున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు దోహదపడుతున్నాయి. ఈ విజయాలకు ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవానికి పిలుపునిచ్చింది. సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేడుకలు సందడిగా సాగాయి. **– నమస్తే నెట్‌వర్క్**


లోపలి పేజీల్లో..


నాడు సర్కారు బడులున్నా విద్యార్థులు లేక వెలవెలబోయాయి. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేక.. వేళకు పాఠశాలలు తెరుచుకోక.. పుస్తకాలు సరిగా లేక.. ఒకవేళ అన్నీ సరిగా ఉన్నా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థంకాక విద్యార్థులు సతమతమయ్యారు. బడి భవనాల పైకప్పులు దెబ్బతిని వర్షాలకు కురిసేవి. తలుపులు, కిటికీలు లేక కొన్ని పాఠశాలలు బూత్ బంగ్లాలను తలపించేవి. ఇవన్నీ కళ్లారా చూసిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేందుకు ఇష్టపడేవారు కారు. అప్పు చేసైనా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేవారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేశారు. కొత్త తరగతి గదులు నిర్మించారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతల దుస్తులు ఇచ్చారు. మధ్యాహ్న భోజనం అమలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లల చదువుల కోసం గురుకులాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే బడుల్లో ఇంగ్లిష్ మాధ్యమం అమలు చేసేందుకు , మౌలిక వసతులు కల్పించేందుకు 'మన ఊరు –మన బస్తీ/మనబడి' అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఫలితంగా తల్లిదండ్రులు ఇప్పుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తికనబరుస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యాదినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో విద్యారంగ విజయాలపై ప్రత్యేక కథనం. **– ఖమ్మం ఎడ్యుకేషన్/కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 19**

# సంబురబడి

## తొమ్మిదేళ్లలో ప్రభుత్వ విద్య బలోపేతం

- 'మన ఊరు- మన బడి'తో సర్కార్ బడుల్లో మౌలిక వసతులు
- ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ బోధనకు ప్రాధాన్యం
- కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు పాఠాలు
- గురుకులాలకు ఇప్పుడు మస్తు డిమాండ్
- ఉమ్మడి జిల్లాలో విద్యా వెలుగులు
- నేడు విద్యా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం


IV లో..



పౌష్టికాహారం తింటున్న విద్యార్థులు(ఫైల్)


మొక్కను నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే కందాళ

# సంపూర్ణ ఆరోగ్యానికి మొక్కలే మూలం

- నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి
- హరితోత్సవంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ
- హరిత వనాలతో ఆరోగ్యం: కలెక్టర్


8లో